


# మార్క్

## ఈ టుటోరియల్ లో మీరు చక్కని బుక్ మార్క్ కుట్టటం ఎలాగో నేర్చుకుంటారు.




బుక్ లవర్స్ కి, బుక్ లవర్స్ స్నేహితులకి, సృజనాత్మక ఔత్సాహికులకు ఈ ప్రాజెక్ట్ వారు కొన్ని బ్రౌనీస్ పాయింట్స్ ని సాధించేందుకు ఉపయోగపడుతుంది. ఇది ఎంతో సులభమైనది, సంతోషకరమైనది. ఈ వీడియోలో మీరు అందమైన బుక్ మార్క్ చేయటం ఎలాగో నేర్చుకుంటారు. మీరు కుట్టటంకంటే ఎక్కువగా పుస్తకపఠనాన్ని ఇష్టపడేవారైతే, అప్పుడు మీకు ఇది ఇంకా బాగా నచ్చుతుంది.

ఈ బుక్ మార్క్ ని చేయటానికి మీకు కావాల్సినవి – 8 x 1.5″ ఫెల్ట్ పీస్, మీకు ఇష్టమైన ఏదైనా ఒక చిన్న రంగురంగుల ప్యాచ్ ముక్క, కొన్ని పిన్స్, దారం, మార్కర్, కొలతకి స్కేల్ ఇంకా పింకింగ్ షీర్స్.

మీ పింకింగ్ షీర్స్ తో ఫెల్ట్ అంచులని ట్రిమ్ చేసుకోవాలి, అప్పుడే జిగ్ జాగ్ అంచు వస్తుంది, దీనివల్ల చక్కని డిజైన్ అంచు తోడవుతుంది అలాగే గుడ్డ అంచుల పోగులు ఊడిపోకుండా ఉంటాయి

గుడ్డ మధ్యలో గీత గీసుకోవాలి గుడ్డపైన ఫ్లవర్ ప్యాచ్ ని పెట్టి అది కదలకుండా దానికి పిన్ గుచ్చాలి. ఇప్పుడు దాన్ని కుట్టే సమయం

మీ మెషిన్ ని ఇలా మార్చుకోవాలి – ప్యాటర్న్ సెలక్టర్ ని సి లో ఉంచుకోవాలి, లెంగ్త్ సెలక్టర్ సెలక్టర్ ని ఇక్కడ ఎస్ ఎస్ మోడ్ లో పెట్టుకోవాలి.



మార్క్ చేసుకున్న గీతమీద మొదలుపెట్టి ప్యాచ్ చివరి వరకు కుట్టాలి. కొంచెం కాంట్రాస్ట్ గా ఉండే రంగు దారాలను ఉపయోగిస్తే ఆ డిజైన్ బాగా అందంగా కనిపిస్తుంది.

కుట్టు తరహాని మార్చేందుకు సూదిని పైకెత్తండి – స్టిచ్ పాటర్న్ సెలక్టర్ ని ఏ కి తిప్పి, స్టిచ్ లెంగ్త్ సెలక్టర్ని మాత్రం ఎస్ ఎస్ మోడ్ లోనే ఉంచుకోవాలి

ఇప్పుడు ఇందాక మీరు వదిలిన చోటు నుండి కుట్టటాన్ని కొనసాగించాలి. పిన్ ని తీసివేసి, ప్యాచ్ మధ్య వరకు కుట్టుకోవాలి. సూదిని పైకెత్తి, మిగిలిన దారాన్ని, రెండువైపుల అంచులని కట్ చేసుకోవాలి. ఇదిగో చూసారా! మీ బుక్ మార్క్ సిద్ధమైంది.




ఈ బుక్ మార్క్ కోసం మేము పువ్వుల ప్యాచ్ ని ఎంచుకున్నాం, కానీ మీరు ఖాళీగా ఉండే మీ సొంత ప్యాచ్ ని ఎంచుకోండి లేదా సృష్టించుకోండి – ఉదాహరణగా చెప్పాలంటే ఒక పెద్దది, ఒక చిన్న చదరంలో త్వరగా పెట్టేసాం. లేదా ఇది ఏదైనా కల్పించుకుని చేసిన పనైనా కావచ్చు, లేదా మీ మనస్తత్వానికి అద్దంపట్టే ప్యాచ్ అయినా కావచ్చే... ఆ డిజైన్ ప్యాజ్ ఎలాంటిదైనా సరే ప్రయత్నించండి.